క్లుప్తంగా

కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

భువనగిరిటౌన్: హిందూ సంస్కృతి, సంప్రదాయాల గురించి చులకనగా మాట్లాడుతూ, హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న మాజీ సీఎం కేసీఆర్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతు కె. జెండగేకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత సహాయ కార్యదర్శి భానుప్రసాద్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి శ్రీశైలంయాదవ్, కోశాధికారి చామ రవీందర్, ధర్మప్రసాద్, సందీప్, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ భానుప్రసాద్ ఉన్నారు.

ప్రతి హామీని అమలు చేస్తాం


పార్టీలో చేరినవారితో ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో మత్స్యసంఘం చైర్మన్ కర్రె రమేష్, నకిరేకంటి ఎల్లయ్య, చలమల్ల రాజేందర్‌రెడ్డి, గంట శ్రీకాంత్‌రెడ్డి, డిల్లీ ప్రమోదర్‌రెడ్డి, దేప బుచ్చిరెడ్డి, కర్రె వెంకటయ్య, రాములు, బుట్టి సైదులు, కురుమ నర్సింహ, జినుక సాయిలు, కుమార్, వరికుప్పల రవి ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు పెద్దులు, నిమ్మల మధు, మాజీసర్పంచ్‌లు సత్తిరెడ్డి, నకిరేకంటి స్వప్నా రవిందర్, పోచబోయిన పరమేష్, గంజి భాస్కర్, వెంకటేష్, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి


మాట్లాడుతున్న క్యామ మల్లేశం

బీబీనగర్: అసెంబ్లీ ఎన్నికల్లో సాధ్యం కాని హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం అన్నారు. మంగళవారం బీబీనగర్, కొండమడుగు, వెంకిర్యాల, భట్టుగూడెం, బ్రహ్మణపల్లి, రాఘవాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ కార్యకర్తలు తన గెలుపునకు కృషి చేయాలని కోరారు. బీఆర్‌ఎస్ గత 10ఏళ్లలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రచారం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జ్ దయాకర్ రెడ్డి, నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ సుధాకర్‌గౌడ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి

భూదాన్‌పోచంపల్లి : ఎంపీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో జరిగిన పట్టణ, మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మిక పక్షాన నిలిచే సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణకార్యదర్శి కోడె బాల్‌నర్సింహ, నాయకులు కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, పత్తి బిక్షపతి, బేతి కమలమ్మ, కోట రమేశ్, దుబ్బాక జగన్, నోముల కృష్ణారెడ్డి, కల్యూరి భిక్షపతి పాల్గొన్నారు.

సీపీఎంను గెలిపించాలి

భువనగిరి రూరల్ : బీజేపీ, కాంగ్రెస్‌ను ఓడించి ప్రజల పక్షాన పోరాడే సీపీఎంను గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యుడు అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, ఏదునూరి మల్లేశం, అశోక్, ఎల్లయ్య, ఎల్లంల వెంకటేష్, పాండాల మైసయ్య, యాదగిరి, జిట్టా అంజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రచార రథం ప్రారంభం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో సీపీఎం ప్రచార రథాన్ని మంగళవారం సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం ప్రారంభించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం నిస్వార్థంగా పని చేస్తున్న సీపీఎం భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ, టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు, ప్రభాకర్, కందుకూరి నర్సయ్య, వేముల భిక్షం, బుగ్గయ్య, గుండు లక్ష్మి, అలివేలు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు


తోట శ్రీవల్లి, జ్ఞానేశ్వర్, యోగేంద్ర, లోడి మణికంఠ, పి.శ్రావణి, ఎ.సౌమ్య


ఆదోత్ సురేష్, రాకేష్, నవ్యశ్రీ, టి. స్పందన, నవ్యశ్రీ, శయనాష్


విజయేందర్‌రెడ్డి, గంజి కాలేబ్, బద్దం పూజ, కొలను రత్న, మైథిలి, స్పందన

ఆలేరురూరల్ : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాల విద్యార్థులు మంగళవారం విడుదలైన పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలో 675 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 641 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 94.96 ఉత్తీర్ణతశాతం నమోదైనట్లు మండల విద్యాధికారి జంగటి కృష్ణ తెలి పారు. మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ విద్యార్థిని సుమంతి 10 జీపీఏ, కొలనుపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి భరత్‌కుమార్ 9.7జీపీఏ, శ్రీనివాస్‌పురం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని లహరి 9.5 జీపీఏ, టుంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వేణుతేజ 9.3 జీపీఏ సాధించారు.

యాదగిరిగుట్ట రూరల్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. చొల్లేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. చిన్నకందుకూరులో 88.5 శాతం, దాతర్‌పల్లిలో 87.2, కాచారంలో 85.7, వంగపల్లిలో 82.6, యాదగిరిగుట్ట (బాలికల) పాఠశాలలో 92.3, మల్లాపురం 85.7, పెద్దకందుకూర్ 95.5, యాదగిరిపల్లి 82.0, మాసాయిపేట 84.0, యాదగిరిగుట్ట బాలుర పాఠశాలలో 80.0, గౌరాయపల్లిలో 88.9 శాత ఉత్తీర్ణత నమోదైంది. చిన్న కందుకూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన కె. భార్గవికి 9.7 జీపీఏ సాధించింది.

రామన్నపేటలో 88.5శాతం ఉత్తీర్ణత

రామన్నపేట : రామన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 287మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాయగా 254మంది ఉత్తీర్ణులయ్యారు. 88.50శాతం ఉత్తీర్ణత సాధించారు. వెల్లంకి ఉన్నత పాఠశాలకు చెందిన తలారి జ్ఞానేశ్వర్ 9.8జీపీఏ, సిరిపురం గ్రామానికి చెందిన రామోజు ప్రసన్న 9.7 జీపీఏను సాధించినట్లు మండల విద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

జనంపల్లి గురుకులంలో..

జనంపల్లి గురుకుల పాఠశాలకు చెందిన 74మంది విద్యార్థులు పరీక్ష రాయగా 73మంది ఉత్తీర్ణతను సాధించారు. పాశం దక్షిత, తోట శ్రీవల్లి లు 10/10 జీపీఏను సాధించి టాపర్లుగా నిలిచారు. నలుగురు 9.8జీపీఏను, ఎనిమిది మంది 9.7జీపీఏను, నలుగురు 9.5జీపీఏను సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజా తెలిపారు.

ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం): మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 187 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయగా మంగళవారం వెలువడి ఫలితాల్లో 166 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పెరబోయిన యోగేంద్ర 9.5 జీపీఏ , పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లోడి మణికంఠ 9.2జీపీఏ సాధించారు.

సత్తాచాటిన గురుకుల విద్యార్థినులు

మోటకొండూర్: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. మండలవ్యాప్తంగా మొత్తం 211 మంది పరీక్షలు రాయగా 208మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని అమ్మనబోలు, చాడ, ఇక్కుర్తి, మాటూర్, ముత్తిరెడ్డిగూడెం గ్రామాల్లో ఉన్నత పాఠశాలలు, మహాత్మా జ్యోతిరావు పూలే బాలి కల గురుకుల పాఠశాలలో వందశాం ఉత్తీర్ణత సాధించారు. మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థినులు 9.8జీపీఏ సాధించారు.

బాలికలదే పైచేయి..

బొమ్మలరామారం : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 595మంది పరీక్షలు రాయగా 493 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 83శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 406 మంది పరీక్షకు హాజరుకాగా 320మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 79శాతం నమోదైనట్లు ఎంఈఓ జంగిటి కృష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు చెందిన ఎ.సౌమ్య 9.5 జీపీఏ సాధించింది.మర్యాల జెడ్పీ హై స్కూల్‌కు చెందిన ఆజోత్ సురేష్ 9.3 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

రాజాపేట మండలంలో..

రాజాపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాల్లో ప్రతిభ చాటారు. మండలంలో 13 ఉన్నత పాఠశాలలు, ఒకటి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, రెండు ప్రైవేటు పాఠశాలలు ఉండగా ఇందులో 359 మంది విద్యార్థులకు 343 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 95.54 ఉత్తీర్ణత శాతం నమోదైంది. రఘునాథపురం ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి కొంగరి రాజేష్ 10జీపీఏ, కొంగరి నవ్యశ్రీ 9.7 జీపీఏ, వడ్లకొండ స్నిగ్ధ 9.7 జీపీఏ సాధించారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన రోహిత్ కుమార్, ఏ భార్గవ్, సాయిచరణ్‌లు 9.2 జీపీఏ సాధించారు. సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, బేగంపేట, పాముకుంట, పారుపల్లి, సింగారం ఉన్నత పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

పోచంపల్లిలో 92.8 శాతం ఉత్తీర్ణత

భూదాన్‌పోచంపల్లి : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 92.8 ఉత్తీర్ణత శాతం నమోదైంది. మండల వ్యాప్తంగా 542 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 503 మంది ఉత్తీర్ణులయ్యారని మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి తెలిపారు. బీసీ గురుకుల పాఠశాల విద్యార్థి విజయేందర్‌రెడ్డి (10జీపీఏ), పోచంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి గంజి కాలేబ్ (9.8 జీపీఏ), మోడల్ స్కూల్ విద్యార్థి హర్షవర్ధన్‌రెడ్డి (9.8 జీపీఏ), బీసీ గురుకుల విద్యార్థి ఆర్.శ్రీకాంత్ (9.8/10 జీపీఏ) సాధించారు.

టీఎస్‌ఎంఎస్ విద్యార్థుల ప్రతిభ


బిందు, దీపిక

గుండాల : పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని టీఎస్‌ఎంఎస్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మచ్చ బిందు 9.8 జీపీఏ, నర్రాముల దీపిక 9.7 జీపీఏ, సుద్దాల జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని ముత్యం ప్రియాంక 9.7 జీపీఏ సాధించారు. మండలంలో మొత్తం 267 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 247 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 92.51 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి వి.శ్రీధర్ తెలిపారు.

తుర్కపల్లిలో 70.94 ఉత్తీర్ణత

తుర్కపల్లి: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో మొత్తం 351 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 249 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 70.94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ క్రిష్ణ తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థు 92.13 శాతం ఉత్తీర్ణత సాధించారు. బద్దం పూజ 9.8, కె. రత్న 9.7, ఆకుల సాయి వాణి, కె. అనుశ్రీ, 9.5, కె. ప్రణవి, వి. పూజిత 9.3జీపీఏ సాధించారు.

బీబీనగర్ మండలంలో

బీబీనగర్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మొత్తం 718మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 671మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 88.3 ఉత్తీర్ణత శాతం నమోదైందని పేర్కొన్నారు. మండలంలోని మహాదేవ్‌పురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన మహమ్మద్ శయానాష్ 9.5 గ్రేడ్ సాధించారు.

మోత్కూరు మండలంలో..


తేజశ్రీ, సరయూ

మోత్కూరు : మోత్కూరు మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 504 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 475 మంది ఉత్తీర్ణులయ్యారని, 94.25 శాతం ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి వేపూరి శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పయ్యావుల సరయూ, చామకూరి తేజశ్రీ 9.8 జీపీఏ సాధించారు. కస్తూరిబా పాఠశాలకు చెందిన ఎ.శరణ్య 9.2 జీపీఏ, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌కు చెందిన బి.నాగరాజు, ఎం.శరత్ 9.7 జీపీఏ సాధించినట్లు తెలిపారు.

చౌటుప్పల్ మండలంలో..

చౌటుప్పల్ : పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో చౌటుప్పల్ మండలంలో 86.56శాతం ఉత్తీర్ణత లభించింది. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 1258మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 1089మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కొయ్యలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.శ్రావణి 10జీపీఏ, తెలంగాణ బాలికల గురుకులంలో 100శాతం ఉత్తర్ణత సాధించగా ఇద్దరు విద్యార్థినులు 10జీపీఏ, తూప్రాన్‌పేటలోని ఎస్సీ బాలికల గురుకలంలో వందశాతం ఉత్తీర్ణత సాధించగా ఇద్దరు విద్యార్థినులు 10జీపీఏ సాధించారు. ప్రభుత్వ నేలపట్ల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 100శాతం, లింగోజిగూడెం పాఠశాలలో 53.3శాతం ఉత్తీర్ణత సాధించారు.

గురుకుల విద్యార్థినుల విజయకేతనం

చౌటుప్పల్‌లోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల నూటికి నూరు శాతం ఫలితాలు సాధించింది. మైథిలీ, స్పందన 10జీపీఏ, పూజ, ప్రసన్న, గీతిక, శ్రావ్యలకు 9.8జీపీఏ సాధించారు. మరో ఆరుగురికి 9.7జీపీఏ, మరో ఆరుగురికి 9.6జీపీఏ సాధించి సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ సరోజమ్మ అభినందించారు.

అడ్డగూడూరులో 99.4శాతం ఉత్తీర్ణత


ఎ. హాసిని, ఎం. మౌనిక

అడ్డగూడూరు : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మంగళవారం విడుదలైన పది పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. మండలవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 181 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 180 మంది ఉత్తీర్ణులయ్యారు. సా మొత్తంగా 99.4 శాతం ఉత్తీర్ణత సాంధిచారు. మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఎ.హాసిని విద్యార్థిని 10జీపీఏ, పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు 9.7 జీపీఏ సాధించారని ప్రిన్సిపల్ రూప తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉమ్మేయమన్ 9.5 జీపీఏ, కోటమర్తి పాఠశాలకు చెందిన బి.శ్రీశైలం 9.5జీపీఏ , చౌల్లరామారం పాఠశాలకు చెందిన మనిషా 8.5జీపీఏ, అజింపేట పాఠశాలకు చెందిన జి. ప్రశాంత్ 8.2జీపీఏ , డీ. రేపాక పాఠశాలకు చెందిన సీహెచ్ బన్ని 8.5జీపీఏ ,కస్తూరిబా పాఠశాలకు చెందిన ఎం. మౌనిక, ఎ.మహేశ్వరి, జీ. మనీషాలు 9.5 జీపీఏలను మండల ఇన్‌చార్జ్ విద్యాధికారి శ్రీధర్ తెలిపారు.

సర్వేల్ గురుకులంలో వందశాతం ఉత్తీర్ణత


ఉదయ్‌కుమార్ మహేష్

సంస్థాన్ నారాయణపురం: పదో తరగతి ఫలితాల్లో సంస్థాన్ నారాయణపురం మండల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. మండలంలో 417 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 383 మంది ఉత్తీర్ణులయ్యారు. 91.85 శాతం ఉత్తీర్ణత సాధించారు. సర్వేల్ గురుకుల పాఠశాల 100 శాతం ఉత్తీర్ణ సాధించారు. పాఠశాలకు చెందిన 17మంది విద్యార్థులు 10జీపీఏ సాధించగా సర్వేల్ పాఠశాలకు చెందిన కె.పల్లవి, యూ.జశ్వంత్, నారాయణపురం జెడ్పీ హెచ్‌ఎస్‌కు చెందిన మేకని ఆశ్విత, మెట్టు అశ్విత, ఆదర్శ పాఠశాలకు చెందిన గోల్లూరి శ్రీవెన్నల, జక్కర్తి విగ్నేష్‌సవార్కర్‌లు 9.8జీపీఏ సాధించారు. ఆదర్శ పాఠశాలకు చెందిన నీల మహాలక్ష్మి, పుట్టపాక పాఠశాలకు చెందిన గోపరాజు అంకితలు 9.7జీపీఏ సాధించారు.

సర్వేల్ గురుకులంలో

సర్వేల్ గురుకులం పాఠశాలకు చెందిన బంటు ఉదయ్‌కుమార్, గడ్డం మహేష్, దరావత్ అభిలాష్, బండారపు కృష్ణవంశీ, చింతలచెర్వు సంతోష్‌తో పాటు మరో 12 మంది 10జీపీఏ సాధించారు. 9నుంచి 9.8జీపీఏ 80 మంది విద్యార్థులు సాధించారు.

సంక్షిప్త సమాచారం

ముగిసిన ఆర్‌ఎస్‌ఎస్ శిబిరం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో సాయి చైతన్య హైస్కూల్‌లో జరుగుతున్న ఆర్‌ఎస్‌ఎస్ శిబిరం ఆధ్వర్యంలో మంగళవారం ముగిసింది. వ్యక్తిత్వ వికాసము, శారీరక ధృడత్వము, దేశ భక్తి, సమాజ సేవ, క్రమశిక్షణ వంటి అంశాలని ప్రతి వ్యక్తిలో పెంపొందించాలనే ఉద్దేశం తో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఎల్‌ఓసీ అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని రామలింగంపల్లి గ్రామానికి చెందిన మైల మమతకు మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీని మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, అధ్యక్షుడు పాక మల్లేశ్, గ్రామశాఖ అధ్యక్షుడు బంటు గణేశ్, నాయకులు మండల వెంకటేశ్, బంటు శివ, మండల్ నర్సింహ, మండల్ సోములు, జినుకల కుమార్ పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

భువనగిరి రూరల్ : గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. ఎంపీపీ నరాల నిర్మల అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి బొక్క కొండల్‌రెడ్డి, కంచి లలిత మల్లయ్య, రాంపల్లి కష్ణ, రమేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని కంచనపెల్లికి చెందిన మెరుగు అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతడితో కలిసి 10 వ తరగతి చదువుకున్న మిత్రులు రూ.50 వేలు సమకూర్చి మంగళవారం మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి ప్రభాకర్ రెడ్డి బుగ్గ వెంకటేశం,సుధాకర్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కేసరి యూత్ అసోసియేషన్ అధ్యక్షులు రేగు బాల్‌నర్సయ్య అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడాకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వంగపల్లి పాఠశాల మైదానంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో, కేసరి యూత్ సౌజన్యంతో మే 1వ నుంచి 31 వ తేదీ వరకు బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ ఉచిత క్రీడా శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ కోచ్ గుండ్లపల్లి వెంకటేశ్, సీనియర్ క్రీడాకారులు ఎస్.కే సయ్యద్, ఆదర్శ్, కాశ్లె బాల నర్సయ్య, పర్వతాలు, శివ, రాము, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో బీజేపీ రావడం ఖాయం

ఆలేరురూరల్ : కేంద్రంలో బీజేపీ రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గంగేష్, సముద్రాల శ్రీనివాస్, వెంకటేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

భూదాన్‌పోచంపల్లి : ఉద్యోగంలో ఉత్తమ సేవలు అందిస్తేనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని జెడ్పీ సీఈఓ శోభారాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అప్పల చంద్రమౌళి ఉద్యోగ విరమణ సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సీఈఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డీఈఈ హరీష్, తెలంగాణ రాష్ట్ర మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంపాల సత్యనారాయణరెడ్డి, ఎంపీడీఓలు రాపర్తి భాస్కర్, బాలశంకర్, ఎంపీఓ మాజిద్, ఎలిమినేటి లోకేశ్వర్ రెడ్డి, అపర్ణ పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం


ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజం అని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనువాసరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎండి నిరంజన్, పీఆర్‌ఏఈ సునిత, ఎంపీఓ పద్మావతి, విక్టర్ జోబ్, నరేష్ పాల్గొన్నారు.

సాగునీటి కాల్వలు పూర్తి చేస్తాం


మాట్లాడుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

వలిగొండ: పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపిస్తే నిధులు మంజూరు చేయించి ఈ ప్రాంత సాగు నీటి కాల్వలు పూర్తి చేస్తామని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిలతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కమీషన్లు తీసుకుని కాళేశ్వరం నిర్మిస్తే కూలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు చెక్కు చెదరకుండా ఉన్నాయన్నారు. గతంలో ఈ ప్రాంతంలోని సాగు నీటి కాల్వలను తమ సొంత ఖర్చుతో పూర్తి చేశామని గుర్తు చేశారు. మునుగోడులో బీఆర్‌ఎస్ ఖాళీ అయిందని, చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. రైతులను కాపాడే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ ప్రాంత రైతుల చిరకాల కోరిక ధర్మారెడ్డి కాల్వ, బునాదిగాని కాల్వ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతానికి పారిశ్రామిక కారిడార్ తీసుకువచ్చి యువతను ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్‌నర్సింహ, కాసుబా శ్రీనివాస్ రావు, చిట్టెడి జనార్దన్ రెడ్డి, గూడూరు శివాశాంత్ రెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, గుఱ్ఱం లక్ష్మారెడ్డి, పాశం సత్తిరెడ్డి, చేగూరి మల్లేశం, గరిసె రవి, బెలిద నాగేశ్వర్, బోళ్ల శ్రీనివాస్, కొమురయ్య పాల్గొన్నారు.

ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే : ఎమ్మెల్యే


సోమేశ్వరాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

భువనగిరిటౌన్ : ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీపచ్చలకట్ట సోమేశ్వరాలయంలో పూజలు, చర్చిలో, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా పాలనను చూసి కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ అవినీతి, బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉన్నారన్నారు. భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ సాధిస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, తంగళ్ళపల్లి రవికుమార్, సోమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేస్‌చిస్తీ, మజహార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

వలిగొండ : మండలంలోని మాందాపురం గ్రామ మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, వాకిటి అనంత రెడ్డి, పాశం సతి రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, తుమ్మల యూగందర్ రెడ్డి, కుంభం విద్యాసాగర్ రెడ్డి, గరిసె రవి పాల్గొన్నారు.

సత్తాచాటిన కృష్ణవేణి విద్యార్థులు


రిత్విక, హాసిని, సిద్ధు

భువనగిరి : పదో తరగతి ఫలితాలో పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన మాదిరెడ్డి రిత్విక 10/10 జీపీఏ, ఎస్ హసిని, ఎస్ ప్రణీత్, బి సిద్ధులకు 9.8, జీపీఏ సాధించారు. వీరితో పాటు 17మంది విద్యార్థులు 9 జీపీఏకు సాధించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రఘు అఖిల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మదర్ థెరిస్సా' విద్యార్థుల విజయకేతనం


హిమశ్రీ, రేవంత్‌రెడ్డి, ప్రవళిక

భువనగిరి : పదో తరగతి ఫలితాలో పట్టణంలోని మదర్ థెరిస్సా విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. పాఠశాలకు చెందిన సీహెచ్ హిమశ్రీ 10/10 జీపీఏ, వి రేవంత్‌రెడ్డి, సీహెచ్ ప్రవళిక, ఎస్ రక్షితలు 9.8 జీపీఏ సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాటెండెంట్ సురేష్, ప్రధానోపాధ్యాయులు జయచిత్ర, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

'సాధన' విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న డీఈఓ

భువనగిరి : పదో తరగతి ఫలితాలో పట్టణంలోని సాధన హైస్కూల్ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. పాఠశాలకు చెందిన స్మృతికారెడ్డి, అక్షితలు 10/10 జీపీఏ సాధించారు. విద్యార్థులను డీఈఓ నారాయణరెడ్డి , కరస్పాంటెండెంట్ జిట్టా ధనాప్‌రెడ్డి, ప్రిన్సిపల్ జిట్టా సంగీత అభినందించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, రవి,భవాని, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రిలో సంప్రదాయ పూజలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో మంగళవారం సంప్రదాయ పూజలు కొనసాగాయి. ప్రధానాలయంతో పాటు విష్ణు పుష్కరిణి వద్ద, పాతగుట్ట ఆలయంలో హనుమంతుడిని సింధూరం, పాలతో అభిషేకించారు. అనంతరం తమలపాకులతో అర్చించారు. ఇక ప్రధానాలయంలో నిత్య పూజలు సంప్రదాయంగా జరిపించారు. శ్రీసుదర్శన నారసింహ హోమం, గజవాహన సేవ, నిత్య కల్యాణం, బ్రహ్మోత్సవం నిర్వహించారు. సాయంత్రం వెండి జోడు సేవ వంటి పూజలు కొనసాగాయి.

లీగల్ నోటీసులకు భయపడేది లేదు


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: సీఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు లీగల్ సమన్లు, నోటీసులు పంపిస్తే భయపడేది లేదని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా నాయకుడిగా సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు. దీనిని ఓర్వలేకనే బీజేపీ ఇలాంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు బీజేపీ రద్దు చేసే కుట్ర చేస్తుందనడంలో సందేహం లేదన్నారు. బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఆగమవుతారన్నారు. రిజర్వేషన్లను టచ్ చేస్తే దేశం అగ్నిగుండంగా మారుతుందన్నారు. ఈసారి ప్రజలు కేంద్రంలో బీజేపీని, మోదీని ఇంటికి పంపడం ఖాయమని పేర్కొన్నారు.

క్షేత్ర స్థాయిలో విచారణ


విచారణ చేస్తున్న హరిశ్చంద్రారెడ్డి

సాక్షి ఎఫెక్ట్..

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరుగుతున్న అవకతవకలపై గత నెల 28న 'తరుగు పేరిట ధాన్యం కోత' అనే శీర్షికతో సాక్షిలో ప్రచురితమైంది. అయితే సివిల్ సప్లై గిర్దావర్ హరిశ్చంద్రారెడ్డి క్షేత్ర స్థాయికి రాకుండానే కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో ఫోన్‌లో మాట్లాడి ఎలాంటి అవకతవకలు జరుగ లేదని కలెక్టర్‌కు నివేదిక సమర్పించారు. దీంతో క్షేత్ర స్థాయికి వెళ్లకుండానే విచారణ అనే శీర్షికతో సాక్షిలో 30న మరో ప్రచురితమైంది. దీంతో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో సివిల్ సప్లై గిర్దావర్ సి.హెచ్.హరిశ్చంద్రారెడ్డి సందర్శించి విచారణ నిర్వహించారు. బాధిత రైతు అవిశెట్టి కిరణ్, కేంద్రం నిర్వాహకులు సీఈఓ వరలక్ష్మిలను విచారించారు.